(01 T)

# పదవ తరగతి మాదిరి ప్రశ్న పత్రం , మార్చి-2020

# తెలుగు పేపర్-I (నూతన విధానము)

**(ప్రథమ భాష )**

**సమయం : 2 గం. 45 ని॥** **గరిష్ట మార్కులు : 50**

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్న పత్రంలో మూడు విభాగాలు ఉంటాయి.
2. ప్రశ్న పత్రము చదువుకోవడానికి 15 ని॥లు, జవాబులు రాయడానికి 2 గం॥ 30 ని॥ల సమయం ఉంటుంది.
3. అన్ని ప్రశ్నలకు సమాధానములు సమాధాన పత్రంలోనే రాయాలి.
4. సమాధానాలు గుండ్రంగా, స్పష్టంగా రాయాలి.

## విభాగము-I

### అవగాహన-ప్రతిస్పందన (16 మార్కులు)

**కింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి.** **1 × 4 = 4 మా.**

**1.** తన చూపంబుధి మీఁదఁ జాచి శ్రవణద్వంద్వంబు రిక్కించి వం
చిన చంచద్భుజముల్ సముత్కటకటిసీమంబులన్ బూన్చి తోఁ
క నభోవీధికిఁ బెంచి యంఘ్రు లిఱియంగాఁ బెట్టి బిట్టాది గ్ర
క్కున నక్కొండ యడంగఁ ద్రొక్కి పయికిం గుప్పించి లంఘించుచోన్

**(లేదా)**

దెసలను కొమ్మ లొయ్య నతిదీర్ఘములైన కరంబులన్ బ్రియం
బెసఁగఁగ నూది నిక్కి రజనీశ్వరుఁడున్నత లీలఁ బేర్చు నా
కస మను పేరి భూరుహము కాంతనిరంతర తారకా లస
త్కుసుమ చయంబు గోయుటకొకో యనఁ బ్రాఁకె సముత్సుకాకృతిన్

**కింది పద్యాలలో ఒకదానిని పాదభంగం లేకుండా పూరించి, భావం రాయండి.** **1 × 4 = 4 మా.**

**2.** స్థిరతర ధర్మవర్తన ..........................................................
.................................................................................
.................................................................................
................................................... నేమి కొఱంత భాస్కరా !

**(లేదా)**

మా సర్దారుఁడు తొందరన్ ..............................................

..........................................................................

..........................................................................

...................................................... దాల్మి సారింపుమీ !

**కింది పరిచిత పద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **4 × 1 = 4 మా.**

ఓ మునీశ్వర ! వినవయ్య యున్న యూరుఁ
గన్న తల్లియు నొక్క రూపన్న రీతి
యటు విశేషించి శివుని యర్ధాంగ లక్ష్మి
కాశి ; యివ్విటి మీఁద నాగ్రహము దగునే ?

**ప్రశ్నలు :**

3. కన్నతల్లిని, ఉన్న ఊరును ఎలా భావించాలి ?
4. కాశి ఎవరి అర్ధాంగ లక్ష్మి ?
5. పద్యంలో సంబోధించబడిన మునీశ్వరుడు ఎవరు ?
6. పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**కింది పరిచిత గద్యాన్ని చదివి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **4 × 1 = 4 మా.**

ఇఁక నాకిక్కడ వసింపఁ దగదు. ఇప్పుడు నా వృత్తాంతము పరులతోఁ జెప్పికోలును యుక్తము గాదు. అర్ధనాశము, మనస్తాపము, గృహమందలి దుశ్చరితము, వంచనము, పరాభవమును ప్రకాశింపఁజేయదగదని పెద్దలు చెప్పుదురు. దైవానుకూల్యము లేక పౌరుషము చెడినప్పుడు మానవంతునికి వనవాసము కంటె సుఖము లేదు. కుసుమస్తబకము వలె మానవంతుడు సర్వజనుల మూర్థము మీఁదనయిన నుండవలె, లేదా వనమందు సమసి పోవలె. ఇక్కడనే వాసము చేసుకొని యాచనతో జీవించెదనంటినా దాని కంటె గర్హితము లేదు.

**ప్రశ్నలు :**

7. అర్ధనాశం, మనస్తాపం మొదలగువాటిని ప్రకాశింపజేయకూడదని ఎవరంటారు ?
8. మానవంతునికి ఎప్పుడు వనవాసము సుఖమయినది ?
9. పై గద్యంలోని మాటలు ఎవరు ఎవరితో అన్నారు ?
10. పై గద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

## విభాగము-II

### వ్యక్తీకరణ-సృజనాత్మకత (22 మార్కులు)

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి.** **7 × 2 = 14 మా.**

11. "పల్లెటూళ్ళు కన్నీళ్ళు పెడుతున్నవి" అని రచయిత అన్న మాటలను సమర్థించండి.

12. మానవులు పరుల ధనాన్ని ఆశించి ఏయే పనులు చేస్తారని ధూర్జటి చెప్పారు ?

13. "ప్రతి వాళ్ళు ప్రశ్నించారు చరిత్ర సాగిన క్రమాన్ని" అని స్త్రీల గురించి రచయిత్రులు పేర్కొనడంలో గల ఔచిత్యాన్ని రాయండి.

14. "మానవ చరిత్రలో అన్నీ అసాధారణ పర్వదినాలే" – అని కవి చెప్పిన మాటలలో గల ఆంతర్యమేమిటి ?

15. "గోరంత దీపాలు" పాఠ్యభాగ నేపథ్యాన్ని రాయండి.

16. "ధన్యుడు" పాఠ్యభాగ రచయితను గురించి రాయండి.

17. "ప్రబంధం" ప్రక్రియను గురించి రాయండి.

**కింది ప్రశ్నలకు 8 లేక 10 వాక్యాలలో జవాబులు రాయండి.** **2 × 4 = 8 మా.**

18. సీతాన్వేషణ నిమిత్తం హనుమంతుడు సముద్రాన్ని లంఘించిన విధానాన్ని వివరించండి.

**(లేదా)**

"స్త్రీ రత్నములు పూజ్యులు" అన్న శివాజీ మాటలను సమర్థించండి.

19. "చిత్రగ్రీవం"లో గల విశిష్ట లక్షణాలను రాయండి.

**(లేదా)**

"అమరావతి అద్భుతమైన శిల్ప కళకు కాణాచి" అన్న విషయాన్ని వివరించండి.

## విభాగము-III

### భాషాంశాలు (12 మార్కులు)

20. "అర్థాంతరన్యాసం" అలంకార లక్షణం రాసి ఉదాహరణ ఇవ్వండి. **1 × 2 = 2 మా.**

21. **కింది పద్య పాదాలలో ఒకదానికి గురు లఘువులు గుర్తించి, గణ విభజన చేసి ఏ పద్యపాదమో తెలిపి యతి ప్రాసలను రాయండి.** **1 × 4 = 4 మా.**

వెన్నెల వెల్లి పాల్కడలి వ్రేఁకదనంబునఁ బేర్చి దిక్కులన్

**(లేదా)**

నరుగుచుఁ గాకి రెట్టయిడి నందున నేమి కొఱంత భాస్కరా !

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** $12 \times {}^{1}/_{2} = 6$ **మా.**

22. చంపకవతి అను పట్టణము నందు చూడాకర్ణుడు అను పరివ్రాజకుడు కలదు.

    **(గీత గీసిన పదానికి అర్థం గుర్తించి విడిగా రాయండి)**

    అ) సన్న్యాసి ఆ) పిచ్చివాడు ఇ) బుద్ధిహీనుడు ఈ) బుద్ధిమంతుడు

23. దివిలో కోటానుకోట్ల నక్షత్రాలు ప్రకాశిస్తుంటాయి.

    **(గీత గీసిన పదానికి అర్థం రాయండి)**

24. రోజు రోజుకు పసిడి ధర పెరుగుతోంది.

    అ) పుత్తడి-ఇత్తడి ఆ) పుత్తడి-వెండి ఇ) పుత్తడి-బంగారం ఈ) పుత్తడి-కంచు

    **(గీత గీసిన పదానికి పర్యాయ పదాలు గుర్తించి విడిగా రాయండి)**

25. శ్రీరాముడు శివుని కార్ముకమును అవలీలగా ఎక్కుపెట్టాడు.

    **(గీత గీసిన పదానికి రెండు పర్యాయ పదాలు రాయండి)**

26. వనము జంతుకోటికి నిలయము.

    **(గీత గీసిన పదానికి రెండు నానార్థాలు రాయండి)**

27. పెద్దల పట్ల గౌరవం చూపడం మంచి లక్షణం.

    **(గీత గీసిన పదానికి వికృతి పదం రాయండి)**

28. పెద్దన మనుచరిత్ర అనే కబ్బం రాసాడు.

    **(గీత గీసిన పదానికి ప్రకృతి పదం రాయండి)**

29. "సర్వభూతముల పట్ల స్నేహభావం కలవాడు" **అనే వ్యుత్పత్త్యర్థం గల పదాన్ని రాయండి.**

30. మీరాబాయి గొప్ప భక్తురాలు

    **(గీత గీసిన పదాన్ని విడదీసి రాయండి)**

31. నా ప్రయత్నమంతా నిష్ఫలము అయింది.

    **(గీత గీసిన పదం యొక్క సంధి పేరు రాయండి)**

32. ఇటీవల నేను కాశీ నగరమును సందర్శించినాను.

    **(గీత గీసిన పదం ఏ సమాసమో రాయండి)**

33. పేదలకు యథాశక్తిగా సహాయం చేయడం మనందరి కర్తవ్యం.

    **పై వాక్యంలో అవ్యయీభావ సమాసమునకు చెందిన పదాన్ని గుర్తించి విడిగా రాయండి.**

# తెలుగు, ప్రశ్న పత్రము-I (01 T)

(ప్రథమ భాష)

# మూల్యాంకన నియమావళి

**సాధారణ సూచనలు :**

1. విద్యార్థి స్థాయిని బట్టి సమాధానానికి మార్కులు వేయాలి.
2. సమాధానం విషయానుగుణంగా ఉంటే సగం కంటే ఎక్కువ మార్కులు ఇవ్వాలి.
3. విద్యార్థి రాసిన అంశాలలో అక్షరదోషాలకు 1/8 మార్కు చొ॥న ఒక్కొక్క ప్రశ్నకు గరిష్టంగా ఒక మార్కు చొ॥న తగ్గించాలి.
4. ఒకే విధమైన తప్పును ఒక తప్పుగానే పరిగణించాలి.
5. తప్పు సమాధానాన్ని కొట్టివేసి మార్జిన్‌లో సున్న (0) వేయాలి.
6. అదనపు ప్రశ్నలకు సమాధానాలు రాసినచో మార్కులు వేసి ఎక్కువ మార్కులను మాత్రమే పరిగణనలోకి తీసుకుని మిగిలిన వాటికి "అధికము" అని రాయాలి.
7. అసంగతము, అప్రస్తుతము, అధికము లాంటి విషయాలను మూల్యాంకనములో పొందుపరచాలి.
8. పేజీవారి మార్కులను ఏ పత్రానికి ఆ పత్రంలోనే వేయాలి. మార్కులు లేనిచో సున్న (0) అని రాయాలి.
9. పేజీవారిగా, ప్రశ్నవారీగా మార్కులను సరిచూసుకొన్న తరువాత సమానం చేసి అక్షరాలలో చివర్లో రాయాలి.
10. ఉత్తీర్ణతకు దగ్గరగా ఉన్న విద్యార్థి సమాధాన పత్రాన్ని మరోమారు పరిశీలించి విద్యార్థికి న్యాయం చేయాలి.

## విభాగము-I

### అవగాహన-ప్రతిస్పందన (16 మార్కులు)

**ఏదేని ఒక పద్యానికి ప్రతి పదార్థము వ్రాయుము.** **1 × 4 = 4 మా.**

1. అన్వయ క్రమాన్ని పాటించినచో 1 మా
2. పదాలు - అర్థాలు 3 మా.

} 4 మార్కులు

**1.** **తన చూపంబుధి మీఁదఁ జాచి శ్రవణద్వంద్వంబు రిక్కించి వం**
**చిన చంచద్భుజముల్ సముత్కటకటీసీమంబులన్ బూన్చి తోఁ**
**క నభోవీధికిఁ బెంచి యంఘ్రు లిఱియంగాఁ బెట్టి బిట్టూది గ్ర**
**క్కున నక్కొండ యదంగఁ ద్రొక్కి పయికిం గుప్పించి లంఘించుచోన్**

| | | |
|---|---|---|
| తన చూపు | = | హనుమంతుడు తన దృష్టిని |
| అంబుధి మీదన్ | = | సముద్రము మీద |
| చాచి | = | ప్రసరింపచేసి |
| శ్రవణ ద్వంద్వంబున్ | = | రెండు చెవులను |
| రిక్కించి | = | నిక్కించి |
| వంచిన | = | కొంచెము వంచినట్టి |
| చంచత్ | = | కదులుతున్న |
| భుజముల్ | = | చేతులను |
| సముత్కట | = | మిక్కిలి విశాలమైన |
| కటీ సీమంబులన్ + పూన్చి | = | నడుమ ప్రదేశము నందు ఆనించి |
| తోకన్ | = | తోకను |
| నభోవీధికిన్ | = | ఆకాశ మార్గమునకు |
| పెంచి | = | పెద్దదిగా చేసి |
| అంఘ్రులు | = | పాదాలను |
| ఇఱియన్ + కాన్ | = | బిగియునట్లుగా |
| పెట్టి | = | ఉంచి |
| బిట్టు + ఊది | = | గట్టిగా గాలి పీల్చి |
| గ్రక్కునన్ | = | వెంటనే |

| | | |
|---|---|---|
| ఆ + కొండ | = | తాను నిలబడిన ఆ కొండను |
| అడంగన్ + త్రొక్కి | = | అణగతొక్కి |
| పయికిన్ | = | ఆకాశములోకి |
| కుప్పించి | = | ఎగిరి |
| లంఘించుచోన్ | = | దూకేటప్పుడు. |

(లేదా)

**దెసలను కొమ్మ లొయ్య నతిదీర్ఘములైన కరంబులన్ బ్రియం**
**బెసఁగఁగ నూది నిక్కి రజనీశ్వరుఁడున్నత లీలఁ బేర్చు నా**
**కస మను పేరి భూరుహము కాంతనిరంతర తారకా లస**
**త్కుసుమ చయంబు గోయుటకొకో యనఁ బ్రాఁకె సముత్సుకాకృతిన్**

| | | |
|---|---|---|
| రజనీశ్వరుడు | = | రాత్రికి ప్రభువైన చంద్రుడు |
| దెసలు + అను | = | దిక్కులనెడి |
| కొమ్మలు | = | కొమ్మలను |
| ఒయ్యన | = | మెల్లగా |
| అతి దీర్ఘములు + ఐన | = | మిక్కిలి పొడవైన |
| కరంబులన్ | = | చేతులతో |
| ప్రియంబు | = | ప్రేమ |
| ఎసగగన్ | = | ఎక్కువకాగా |
| ఊది | = | పట్టుకొని |
| నిక్కి | = | తొంగిచూసి |
| ఉన్నత లీలన్ | = | గొప్పదైన రీతిలో |
| పేర్చు | = | విజృంభించు |
| ఆకసము + అను | = | అకాశమనే |
| పేరి | = | గొప్పదైన |
| భూరుహము | = | వృక్షము యొక్క |
| కాంత | = | మనోహరమైన |
| నిరంతర | = | ఎడతెగనివైన |
| తారకా | = | నక్షత్రములనెడి |

| | | |
|---|---|---|
| లసత్ | = | ప్రకాశవంతమైన |
| కుసుమచయంబున్ | = | పూల సమూహమును |
| కోయుటకున్ + ఒకో | = | కోయడం కోసమేమో |
| అనన్ | = | అన్నట్లుగా |
| సముత్సుక | = | మిక్కిలి ఉత్సుకత గల |
| ఆకృతిన్ | = | ఆకారంతో |
| ప్రాకెన్ | = | అంతటా వ్యాపించాడు. |

**క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగం లేకుండా పూరించి, భావం రాయండి.** **1 × 4 = 4 మా.**

| | | |
|---|---|---|
| పాదభంగం లేకుండా పూరిస్తే | **2 మా॥** | } **4 మార్కులు** |
| భావం సరిగ్గా రాస్తే | **2 మా॥** | |

**2. స్థిరతర ధర్మవర్తన ....................................... నేమి కొఱంత భాస్కరా !**

స్థిరతర ధర్మవర్తన బ్రసిద్ధికి నెక్కినవాని నొక్కము
ష్కరుఁడతి నీచవాక్యములఁగాదని పల్కిన నమ్మహాత్ముఁడుం
గొఱంతవహింపఁడయ్యెడ, నకుంఠిత పూర్ణ సుధాపయోధిలో
నరుగుచుఁగాకి రెట్టయిడి నందున నేమి కొఱంత భాస్కరా !

**భావము :** భాస్కరా! అమృత సముద్రము మీదుగా కాకి ప్రయాణము చేస్తున్నప్పుడు సముద్రంలో అది రెట్ట వేసినా సముద్రమునకు ఏ లోటూ రాదు. ఎలాగంటే ధర్మావలంబియైన మానవుణ్ణి ఒక నీచుడు మిక్కిలి హీనములైన మాటలచే నిందించినా ధర్మవర్తనునికి ఏ మాత్రమూ లోపం రాదు.

**(లేదా)**

**మా సర్దారుఁడు తొందరన్ .................................... దాల్మి సారింపుమీ !**

మా సర్దారుఁడు తొందరన్ బడి యసన్మార్గంబునన్ బోయె, నీ
దోసంబున్ గని నొచ్చుకోకు, నినుఁజేర్తున్ నీ గృహంబిప్పుడే
నా సైన్యంబును దోడుఁగా బనిచెదన్, నాతల్లిగాఁ దోడుగా
దోసిళ్లన్ నడిపింతు; నీ కనులయందున్ దాల్మి సారింపుమీ !

**భావము :** మా సర్దారు తొందరపాటు వల్ల జరిగిన ఈ దోషానికి బాధపడకు. నిన్ను ఇప్పుడే నీ ఇంటికి చేరుస్తాను. నా సైన్యాన్ని తోడుగా పంపిస్తాను. నా తల్లిగా భావించి నిన్ను దోసిళ్ళపై నడిపిస్తాను. నీ కన్నుల్లో సహనం పూనుము.

**కింది పరిచిత పద్యాన్ని చదివి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **4 × 1 = 4 మా.**

ఓ మునీశ్వర ! వినవయ్య యున్న యూరుఁ
గన్న తల్లియు నొక్క రూపన్న రీతి
యటు విశేషించి శివుని యర్ధాంగ లక్ష్మి
కాశి ; యివ్వీటి మీఁద నాగ్రహము దగునే ?

**సూచన : పద్యమును చదివి, ఇచ్చిన ప్రశ్నలకు అనుగుణమైన సమాధానం ఒక వాక్యంలో రాసినచో ఒక్కో ప్రశ్నకు ఒక్కో మార్కు వంతున ఇవ్వాలి.**

ప్రశ్నలు :

**3. కన్నతల్లిని, ఉన్న ఊరును ఎలా భావించాలి ?**

**జ.** ఉన్న ఊరును, కన్నతల్లిని ఒకే రూపుగా భావించాలి.

**4. కాశి ఎవరి అర్ధాంగ లక్ష్మి ?**

**జ.** కాశి శివుని అర్ధాంగ లక్ష్మి.

**5. పద్యంలో సంబోధించబడిన మునీశ్వరుడు ఎవరు ?**

**జ.** పై పద్యంలో సంబోధించబడిన మునీశ్వరుడు వ్యాసుడు.

**6. పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.**

(అర్ధవంతమైన ప్రశ్న తయారుచేసినచో 1 మార్కు ఇవ్వాలి.)

**ఇచ్చిన గద్యభాగాన్ని చదివి, అనుగుణమైన నాలుగు ప్రశ్నలకు సమాధానాలు రాసినచో** **4 × 1 = 4 మా.**

**7. అర్ధనాశం, మనస్తాపం మొదలగువాటిని ప్రకాశింపజేయకూడదని ఎవరంటారు ?**

**జ.** అర్ధనాశం, మనస్తాపం మొదలగువాటిని ప్రకాశింపజేయకూడదని పెద్దలు అంటారు.

**8. మానవంతునికి ఎప్పుడు వనవాసము సుఖమయినది ?**

**జ.** దైవానుకూల్యము లేక పౌరుషము చెడిపోయినప్పుడు మానవంతునికి వనవాసము సుఖప్రదమగును.

**9. పై గద్యంలోని మాటలు ఎవరు ఎవరితో అన్నారు ?**

**జ.** పై గద్యంలోని మాటలను హిరణ్యకుడు మంథరుడితో అన్నాడు.

**10. పై గద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.**

(అర్ధవంతమైన ప్రశ్న తయారుచేసినచో 1 మార్కు ఇవ్వాలి.)

## విభాగము-II

### వ్యక్తీకరణ-సృజనాత్మకత (22 మార్కులు)

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి.** **7 × 2 = 14 మా.**

**సూచన :** 11 నుండి 17 ప్రశ్నల వరకు సంబంధిత అంశములు ఏవి వ్రాసిననూ మార్కులు ఇవ్వలెను.

| | | |
|---|---|---|
| విషయమునకు | 1 మా॥ | **2 మార్కులు** |
| వాక్య నిర్మాణక్రమమునకు | 1 మా॥ | |

**11. "పల్లెటూళ్ళు కన్నీళ్ళు పెడుతున్నవి" అని రచయిత అన్న మాటలను సమర్థించండి.**

**జ.** "పల్లెటూళ్ళు కన్నీళ్ళు పెడుతున్నవి" అనేది యథార్థం. సమర్థించదగిన విషయం. ఎందుకంటే పల్లెల్లో ఎక్కువమంది వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తున్నారు. ఆరుగాలం శ్రమించి పంటలు పండిస్తున్నారు. తీరా పంట చేతికి వచ్చే సమయానికి ప్రకృతి కన్నెర్ర చేయడంతో తగిన ఫలితం రాక, ఆదాయం సరిపోక, అప్పుల పాలవుతున్నారు. పట్టణవాసులంతా తమ కష్టఫలాన్ని తింటూ, సుఖాలు అనుభవిస్తూండడం చూసి పల్లెటూళ్ళు కన్నీళ్ళు పెడుతున్నాయి.

**12. మానవులు పరుల ధనాన్ని ఆశించి ఏయే పనులు చేస్తారని ధూర్జటి చెప్పారు ?**

**జ.** మానవులు పరుల ధనాన్ని ఆశించి జాతకాలు చెప్పడం, రాజుల సేవ చేయడం, అబద్ధాలు కల్పించడం, ధర్మాన్ని తప్పడం, చాడీలు చెప్పడం, హింసలు చేయడం, ఉన్నవి, లేనివి పలకడం, మొ॥గు పనులన్నీ చేస్తారని ధూర్జటి చెప్పారు.

**13. "ప్రతి వాళ్ళు ప్రశ్నించారు చరిత్ర సాగిన క్రమాన్ని" అని స్త్రీల గురించి రచయిత్రులు పేర్కొనడంలో గల ఔచిత్యాన్ని రాయండి.**

**జ.** మహిళావరణం పుస్తకాన్ని ప్రచురించడంలో భాగంగా ఆ పుస్తక ప్రచురణకు పూనుకొన్న రచయిత్రులు సమాజంలో ఎంతో సేవ చేసి వెలుగు చూడని స్త్రీ అభ్యుదయ వాదుల్ని, మరియు అనేక రకాల సేవా కార్యక్రమాలలో పాల్గొన్న స్త్రీ మూర్తులను కలిసారు. స్త్రీలకు గుర్తింపు రాకుండా అడ్డుపడుతున్న పురుషాధిక్య ప్రపంచాన్ని ప్రశ్నించిన స్త్రీ మూర్తులు ఎందరో వారిలో ఉన్నారు. కందుకూరి రాజ్యలక్ష్మి, శోభాలత, పావలా శ్యామల అలాంటివారిలో ముఖ్యులు. స్త్రీలకు జరిగిన అన్యాయాలను గురించి ప్రశ్నించిన వారు అనేకమంది కలరని చెప్పడానికి ఉదాహరణగా పై మాటలనుపయోగించారు.

**14. "మానవ చరిత్రలో అన్నీ అసాధారణ పర్వదినాలే" – అని కవి చెప్పిన మాటలలో గల ఆంతర్యమేమిటి ?**

**జ.** పర్వదినం అనగా పండగ రోజు. అనగా సంతోషకరమైన మర్చిపోలేని రోజు. మానవ జీవిత పరిణామ క్రమంలో కొత్త విషయాలను కనుగొన్న రోజులన్నీ పండుగ దినాలేనని కవి అభిప్రాయం. అరుపుల నుంచి అర్థవంతమైన

మాటలు నేర్చుకున్న రోజు, ఆ మాటలతో పాటలు అల్లిన రోజు, సారవంతమైన భూమి నుండి పంటలు పండించుకున్న రోజు, మనసుకు ఉల్లాసం కలిగించే కళలను కనిపెట్టిన రోజు, మొదలగు అన్ని రోజులు మానవజాతి పురోభివృద్ధికి ఆరంభాలే. అందువలన అటువంటి రోజులన్నీ మానవ చరిత్రలో అసాధారణ పర్వదినాలని కవి చెప్పారు.

**15. "గోరంత దీపాలు" పాఠ్యభాగ నేపథ్యాన్ని రాయండి.**

**జ.** సమాజంలోని అనాథ బాలలను చేరదీసి వారికి నీడనిచ్చి విద్యాబుద్ధులు నేర్పిస్తే వారు మట్టిలో మాణిక్యాలుగా వెలుగొందుతారు అని తెలియజేయడమే ఈ పాఠ్యభాగ నేపథ్యం. రైలు ప్రయాణంలో తటస్థపడిన ఒక అనాథ బాలుణ్ణి చేరదీసి విద్యాబుద్ధులు నేర్పిస్తే ఆ బాలుడు ఎదిగిన తరువాత వారిద్దరి మధ్య ఉన్న కృతజ్ఞతా భావాన్ని, మానవ సంబంధాలను గూర్చి తెలియజెప్పడమే ఈ పాఠం నేపథ్యం.

**16. "ధన్యుడు" పాఠ్యభాగ రచయితను గురించి రాయండి.**

**జ.** పరవస్తు చిన్నయసూరి తమిళనాడులోని శ్రీపెరంబుదూరు ప్రాంత నివాసి. మద్రాసులోని పచ్చయ్యప్ప కళాశాలలో తెలుగు పండితుడుగా పనిచేశారు. ఈయన కాలము 1809-1962. ఆయన ఇతర రచనలు అక్షర గుచ్ఛము, ఆంధ్ర కాదంబరి, పద్యాంధ్ర వ్యాకరణము, సూత్రాంధ్ర వ్యాకరణము, శబ్ద లక్షణ సంగ్రహము, బాల వ్యాకరణము. సూరి అనునది ఆయన బిరుదు.

**17. "ప్రబంధం" ప్రక్రియను గురించి రాయండి.**

**జ.** ఇతిహాసాల నుండి గాని ప్రముఖ కావ్యాల నుండి గాని ఒక సంఘటనను తీసుకుని వర్ణనలతో పెంచి ఒక ప్రత్యేక కావ్యంగా మలిస్తే దానిని "ప్రబంధము" అంటారు. అష్టాదశ వర్ణనలు ప్రబంధాలలో కనిపిస్తాయి. శ్రీకృష్ణ దేవరాయల కాలాన్ని ప్రబంధయుగమని అంటారు.

**సూచన : పై అంశాల వంటివి ఏవి రాసినా మార్కులు ఇవ్వాలి.**

**క్రింది ప్రశ్నలకు 8 లేక 10 వాక్యాలలో జవాబులు రాయండి.** **2 × 4 = 8 మా.**

**సూచన : (18, 19 ప్రశ్నలకు) ఇచ్చిన అంశముల వంటివి ఏవి వ్రాసిననూ క్రింద పేర్కొన్న విధంగా మార్కులు ఇవ్వవలెను.**

| | | |
|---|---|---|
| విషయమునకు | 2 మా॥ | 4 మార్కులు |
| వాక్య నిర్మాణక్రమమునకు | 1 మా॥ | |
| పదజాలమునకు | 1 మా॥ | |

**18. సీతాన్వేషణ నిమిత్తం హనుమంతుడు సముద్రాన్ని లంఘించిన విధానాన్ని వివరించండి.**

**జ.** హనుమంతుడు తన శరీరాన్ని పెంచి మహేంద్రగిరి మీదకు అడుగులు వేసి సముద్రం వైపు దృష్టి సారించాడు. తన రెండు చెవులను రిక్కించి, వంగి చేతులను నడుముకు ఆనించి, తోకను ఆకాశానికి పెంచాడు. పాదాలను దగ్గరగా పెట్టి గట్టిగా గాలి పీల్చాడు. అంతేకాక తాను నిలబడ్డ మహేంద్రగిరిని క్రిందకు అణగఁద్రొక్కి పైకి ఎగిరాడు. అప్పుడు హనుమంతుడు ఎగిరినట్లు కాక ఒక పర్వతం ఎగిరినట్లుగా చూసేవారికి అనిపించింది. హనుమంతుడు కొండ అనే విల్లు నుండి వెలువడిన బాణంలా పెద్ద ధ్వనితో లంక వైపు దూసుకుపోయాడు.

అతడు అలా ఎగరడం చూసిన దేవతలు సూర్యుడు వేగంగా కాడి ఉన్న తన రథాన్ని తోలుకు వస్తున్నాడేమో అనుకొన్నారు. హనుమంతుని పిక్కల నుండి వచ్చిన గాలి వేగానికి సముద్రం రెండుగా చీలింది. ఆ గాలి పాతాళములో ఉన్న పాములకు ఆహారం వచ్చిందనే భ్రమను కలిగించింది. ఆ విధంగా హనుమంతుడు సముద్రాన్ని లంఘించి త్రికూట పర్వతంపై వాలాడు.

**(లేదా)**

**"స్త్రీ రత్నములు పూజ్యులు" అన్న శివాజీ మాటలను సమర్థించండి.**

**జ.** శివాజీ "స్త్రీ రత్నములు పూజ్యులు. వారికి ఏ అవమానము చేయరాదు. ఇది నా ఆజ్ఞ మరియు ఆదర్శము" అని అబ్బాజీ సోన్ దేవునితో పలికాడు. ఎక్కడైతే స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు పూజలందుకొంటారని పెద్దల మాట. అనాదిగా హిందూ సంప్రదాయంలో స్త్రీలకు అధిక ప్రాధాన్యం ఉంది. స్త్రీ అబల కాదు సబల అని నిరూపించిన నారీమణులు ఎంతోమంది మన భారతదేశంలో ఉన్నారు. వారందరూ పూజనీయులుగా గౌరవింపబడుతున్నారు. సీతాపతి, ఉమాపతి, గౌరీపతి అను పదాలను పరిశీలిస్తే స్త్రీ పేరు ముందు చెప్పి తదుపరి భర్తకు ప్రాధాన్యమిచ్చేవారని తెలుస్తోంది. పూర్వులు "మాతృదేవోభవ" అని ముందుగా తల్లికి అధిక ప్రాధాన్యతనిచ్చారు. అనసూయ, సావిత్రి, సీత, సుమతి మొదలగు పతివ్రతలు స్త్రీ జాతికి ఎంతో గొప్ప పేరు తెచ్చారు. కనుక స్త్రీలు పూజనీయులు అన్న శివాజీ మాటలు సమర్థించదగినవి.

**19. "చిత్రగ్రీవం"లో గల విశిష్ట లక్షణాలను రాయండి.**

**జ.** చిత్రగ్రీవం చాలా విశిష్టమైన పావురం, దానికి తండ్రి నుండి సాహసం, తల్లి నుండి తెలివితేటలు సంక్రమించాయి. అది పుట్టినప్పుడు బూడిద రంగులో ఉండేది. కాలక్రమేణా ఐదారు వారాలు అయ్యేటప్పటికి దాని శరీరం విచిత్ర వర్ణాలను సంతరించుకుంది. తెలుపు, పసుపు కలబోసుకున్న విచిత్ర వర్ణంలోకి మారింది. గ్రీవం అనగా మెడ. దాని మెడ విచిత్రమైన వర్ణంతో మంచి అందాన్ని సంతరించుకుంది. మూడువారాల వయసు నాటికే ఆహార సంపాదన కోసం చేసిన ప్రయత్నంలో చిత్రగ్రీవం ఒక చీమను తన ముక్కుతో పొడిచి రెండు ముక్కలు చేసింది. ఆ సందర్భంలో అది ఘనకార్యం చేసినట్లుగా ప్రవర్తించింది. చిత్రగ్రీవం తల్లిదండ్రుల సంరక్షణలో ఏపుగా పెరగడమే కాకుండా వారి తెలివితేటల్ని పుణికిపుచ్చుకుని ప్రాముఖ్యాన్ని సంపాదించుకుంది.

**(లేదా)**

**"అమరావతి అద్భుతమైన శిల్ప కళకు కాణాచి" అన్న విషయాన్ని వివరించండి.**

**జ.** అమరావతి అద్భుతమైన శిల్పకళకు కాణాచి అను మాట అక్షర సత్యం. పూర్వకాలంలో అమరావతి అద్భుత క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. గౌతమ బుద్ధుడు అమరావతిని సందర్శించినట్లుగా చారిత్రక ఆధారాలు తెలియపరుస్తున్నాయి. అశోకుడు నిర్మించిన మహా బౌద్ధస్తూపానికి ఆచార్య నాగార్జునుడు మహా ప్రాకారాన్ని

నిర్మించాడు. అమరావతిలో గల దీపాల దిన్నె వద్ద అద్భుత శిల్ప సంపద బయటపడినట్లు లభించిన ఆధారముల ద్వారా తెలుస్తోంది. నాగార్జున కొండ, దంతగిరి, నేలకొండపల్లి, ధూళికట్ట, భట్టిప్రోలు మొ॥గు ప్రదేశాలలో లభించిన బౌద్ధశిల్పాలను "అమరావతి స్కూల్ ఆఫ్ ఆర్ట్" అని పిలుస్తారు. క్రీ॥శ॥ మొదటి శతాబ్దిలోనే శరీర ధర్మశాస్త్రాన్ని తెలియచెప్పే శిల్పాలు, చిత్రాలు అక్కడ రూపుదిద్దుకున్నాయి. కేవలం చిత్రకళలోమాత్రమే సాధ్యమయ్యే హావ భావ ప్రకటనలు అమరావతిలోని శిల్పాలలో గోచరించడం అక్కడి శిల్పకళా నైపుణ్యానికి మచ్చు తునక. అజంతా ఎల్లోరా శిల్పాలు కూడా అమరావతి శిల్పాలను పోలి ఉండటం అమరావతి శిల్పాల విశిష్టత అని చెప్పవచ్చు. అమరావతిలోని శిల్పాలు వివిధ మత, సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకలని చెప్ప తప్పదు.

## విభాగము-III

### భాషాంశాలు (12 మార్కులు)

**20. "అర్థాంతరన్యాసం" అలంకార లక్షణం రాసి ఉదాహరణ ఇవ్వండి.** **1 × 2 = 2 మా.**

| | | |
|---|---|---|
| అలంకార లక్షణమునకు | 1 మా॥ | 2 మార్కులు |
| ఉదాహరణమునకు | 1 మా॥ | |

**జ. లక్షణం :** విశేష విషయాన్ని సామాన్య విషయంతో గాని, సామాన్య విషయాన్ని విశేష విషయంతో గాని సమర్థించి చెప్పుట అర్థాంతరన్యాసాలంకారము.

**ఉదా :** శివాజీ కళ్యాణ దుర్గాన్ని జయించాడు.
వీరులకు సాధ్యము కానిది లేదు కదా !

21. **పద్యపాదాలలో ఒకదానికి గురు లఘువులు గుర్తించి గణ విభజన చేసి, ఏ పద్య పాదమో తెలిపి, యతి, ప్రాసలను రాయండి.** **1 × 4 = 4 మా.**

| | | | |
|---|---|---|---|
| సూచన : | 1) గురు లఘువులు గుర్తించినందుకు | 1 మా | 4 మార్కులు |
| | 2) గణ విభజనకు | 1 మా | |
| | 3) పద్యం పేరు రాస్తే | 1 మా | |
| | 4) యతి ప్రాసలను గుర్తించి రాస్తే | 1 మా | |

| భ | ర | న | భ | భ | ర | వ |
|---|---|---|---|---|---|---|
| U I I | U I U | I I I | U I I | U I I | U I U | I U |
| వెన్నెల | వెల్లి పా | ల్కడలి | వ్రేకద | నంబునఁ | బేర్చి ది | క్కులన్ |

ఇందులో భ, ర, న, భ, భ, ర, వ అను గణములు వరుసగా వచ్చాయి కనుక ఇది ఉత్పలమాల పద్యపాదం.

ఇందులో ప్రతి పాదము నందు భ, ర, న, భ, భ, ర, వ అను గణములుండును.

1వ అక్షరమునకు 10వ అక్షరమునకు యతి చెల్లును (వె – వే)

ప్రతి పాదము నందు 20 అక్షరములుండును.

ప్రాస నియమం కలదు. (ప్రాసాక్షరం – న్నె)

**(లేదా)**

**నరుగుచుఁ గాకి రెట్టయిడి నందున నేమి కొఱంత భాస్కరా !**

| న | జ | భ | జ | జ | జ | ర |
|---|---|---|---|---|---|---|
| I I I | I U I | U I I | I U I | I U I | I U I | U I U |
| నరుగు | చుఁ గాకి | రెట్టయి | డి నందు | న నేమి | కొఱంత | భాస్కరా ! |

ఇందులో న, జ, భ, జ, జ, జ, ర అను గణములు వరుసగా వచ్చాయి కనుక ఇది ఉత్పలమాల పద్యపాదం.

ఇందులో ప్రతి పాదము నందు న, జ, భ, జ, జ, జ, ర అను గణములుండును.

ప్రతి పాదమునందు 21 అక్షరములుండును.

1వ అక్షరమునకు 11వ అక్షరమునకు యతి చెల్లును (అ - అం)

ప్రాస నియమం కలదు (ప్రాసాక్షరం - ర)

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **$12 \times {}^{1}/_{2} = 6$ మా.**

22. అ) సన్న్యాసి
23. ఆకాశము
24. ఇ) పుత్తడి–బంగారం
25. విల్లు, ధనుస్సు
26. జలము, తోట
27. గారవం
28. కావ్యం
29. మిత్రుడు
30. భక్త + ఆలు
31. విసర్గ సంధి
32. సంభావన పూర్వపద కర్మధారయ సమాసము
33. యథాశక్తి